క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్‌లోని 132/33కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉద యం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహర్ డి మాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో క లెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. సమ్మెలో భాగంగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీ యూసీ) నాయకులు కామ్రాన్, దుర్గ, వినోద్, మధు, శ్రీదేవి, శిరీష, రమేష్, శ్రీనివాస్, సరిత, సౌజన్య, గణేష్ పాల్గొన్నారు.

ఆ పార్టీల అధ్యక్ష పదవులు బహుజనులకే ఇవ్వాలి

భువనగిరి టౌన్: తెలంగాణలో 93 శాతానికిపై గా ఉన్న బహుజనులకే రాష్ట్రంలోని ప్రధాన ఏడు రాజకీయ పార్టీల (కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, వైఎస్సార్‌టీపీ, టీజే ఎస్)అధ్యక్ష పదవులు ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అగ్రవర్ణ పార్టీల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ రాస్తారోకో వివిధ కుల సంఘాల నాయకులు సంఘీ భావం తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు శ్రీను యాదవ్, లింగస్వామి, సంజీవ, సురేష్, శివ, మహేష్, రాకేష్, శ్రీకాం త్, రాంబాబు, ప్రవీణ్, వెంకటేష్ ఉన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : మిషన్ భగీరథలో పనిచే స్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లా యీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిరుమల శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లా యీస్ అండ్ వర్కర్స్ యూనియన్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు యస్ఈ ఆఫీస్, మేఘా కంపెనీ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ మల్లేశం, ఉపాధ్య క్షుడు ఉగ్గి బాలరాజ్, రమేష్, సంపత్ కుమా ర్, మహేష్ , యాదగిరి, కర్ణాకర్, అశోక్, ప్రదీప్, మహేందర్, రవి, సత్యనారాయణ, ప్రశాంత్, జంగయ్య, సురేష్ పాల్గొన్నారు.

పీజీ సెట్‌లో 'జాగృతి' విద్యార్థులకు ర్యాంకులు

భువనగిరి: భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు సోమ వారం ప్రకటించిన పీజీ సెట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఎంఎస్సీ డేటా సైన్స్ విభాగంలో కళాశాలకు చెందిన బొడ్డుప ల్లి కావ్య 64వ ర్యాంకు, బింగి సౌమ్య 68, నార గోని పూజ 80, మారగోని శివ భార్గవ్ 128వ ర్యాంకులను సాధించి సత్తాచాటారు. ఈ సంద ర్భంగా సోమవారం సాయంత్రం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ర్యాంకులను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డి అభినందించి వారికి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్‌రెడ్డి, అధ్యాప కులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఎమ్మెల్యే చేయూత

మోత్కూరు: ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న ఓ నిరుపేద విద్యార్థిని చదువుకు తుం గతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆర్థిక చేయూత అందించారు.వివరాల్లోకి వెళితే.. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతానికి చెందిన నిరుపేద విద్యార్థిని వయ్య ప్రవళిక రెండేళ్ల క్రితం తం డ్రిని కోల్పోయింది. తల్లి వసంత కూలి పనులు చేస్తూ ప్రవళ్లికను బీఎస్సీ నర్సింగ్ చదివిస్తుండ గా తృతీయ సంవత్సరం ఫీజు కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుంది. ఈ విషయం తెలుసు కున్న తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ ఆ విద్యార్థినికి రూ.20 వేల నగదును పంపించగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మర్రి అనిల్‌కు మార్ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, నల్ల ప్రభాకర్, గుంటి దేవా, మర్రి ఆనందం, చేతరాశి వెంకన్న, నర్సయ్య, కిషన్, గుంటి రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని ఆరూర్ మధిర అప్పారెడ్డిపల్లికు చెందిన సుక్క శోభ అ నారోగ్యంతో మృతిచెందింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పంజాల రామాంజనేయులు సమకూర్చిన రూ. 10 వేల ఆర్థికసాయాన్నిస్థా నిక కాంగ్రెస్ నాయకులు సోమవారం మృతు రాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, వెలిమినేటి సురేష్, నర్సింహ, ముత్యాలు, పరమేష్, లింగయ్య, నర్సింహ, పెంటయ్య, స్వామి, సత్తయ్య, వినోద్, ప్రసాద్ పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా నిఘా నేత్రాలు

- పనిచేయని సీసీ కెమెరాలు
- పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, చోరీలు
- పట్టించుకోని అధికారులు.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు


మాధవరెడ్డి చౌరస్తాలో పనిచేయని సీసీ కెమెరాలు

భూదాన్‌పోచంపల్లి : పర్యాటక కేంద్రమైన పోచం పల్లి మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయకుండా అలంకారప్రాయంగా దర్శనమిస్తు న్నాయి. మండలంలో నేరాలను నియంత్రించడా నికి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2019లో ప్రజలు, దాతల సహకారంతో పట్టణ కేంద్రంలో 36, మండ లంలోని గ్రామాల్లో సుమారు 453 సీసీ కెమె రాలను ఏర్పాటు చేశారు. కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, వ్యాపార, విద్యాసంస్థలు, దాత లు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహకరించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల ఉన్న శ్రద్ధ వాటి నిర్వహణ పట్ల చూపకపోవడంతో సీసీ కెమె రాలు నిరుపయోగంగా మారాయి.

తొలగించారు..అమర్చడం మరిచారు

పోచంపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా రెండేళ్ల క్రితం మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చారు. స్తంభాలతో పాటు సీసీ కెమెరాలను తొలగించారు. అప్పటి నుంచి తిరిగి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం లేదు. ప్రస్తుతానికి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు మాత్రమే పనిచేస్తున్నాయి. దీంతో పట్టణంలో ఏదైనా సంఘటన చోటుచేసుకున్నా, ఎవరైనా అపరిచిత వ్యక్తులు వచ్చినా, దొంగత నాలు, ప్రమాదాలు జరిగినా కనుగొనేందుకు పోలీసులకు ఇబ్బందిగా మారుతుంది.

పెరుగుతున్న దొంగతనాలు

తాజాగా పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మూడు ఇళ్లలో చోరీలు జరిగాయి. రెండు రోజుల క్రితం పట్టణ కేంద్రంలో వృద్ధురాలి మెడలో నుంచి గుర్తు తెలియని దుండగుడు బంగారు పుస్తెల తాడును దొంగిలించాడు. ఈ కేసుల్లో నేరస్తులను గుర్తించడానికి పోలీసులు షాపుల యజమానులు ఏర్పాటు చేసిన కెమెరాలపై ఆధారపడాల్సి వచ్చిం ది. అయితే షాపుల కెమెరాలలో పుటేజీ అస్పష్టం గా కన్పిస్తుండటంతో దుండగుల వాహనాల నం బర్లను గుర్తించలేకపోతున్నారు. ఇప్పటికైన పోచం పల్లి పట్టణంతో పాటు గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటి నిర్వహణ పట్ల శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.

దాతలు సహకరించాలి



పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్డు విస్తరణలో భాగం గా విద్యుత్ స్తంభాలను మార్చే క్రమంలో స్తం భాలకు అమర్చిన సీసీ కెమెరాలను కూడా తొలగించారు. వాటిలో చాలావరకు పాడైపోయాయి. అయితే పగలు, రాత్రిళ్లు కూడా వెహికల్ నంబర్‌ప్లేట్‌ను నెంబర్లు గుర్తించే నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చే యాలని భావిస్తున్నాం. ఇందుకు దాతలు ముందుకు రావాలని కోరుతున్నాం. అలాగే నేరాల నియంత్రణకు షాపుల యజమానులు విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

– విక్రమ్‌రెడ్డి, ఎస్‌ఐ, భూదాన్ పోచంపల్లి

పథకాల అమలులో తెలంగాణ నంబర్‌వన్

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి


మాట్లాడుతున్న విప్ సునీతామహేందర్ రెడ్డి

బొమ్మలరామారం : సంక్షేమ పథకాల అమలులో దేశంలో తెలంగాణ రాష్ట్ర నంబర్‌వన్ స్థానంలో ఉం దని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఖాజీపేట్ రోడ్డు నుంచి జలాల్‌పూర్ మీదుగా ఎర్రగుంట చౌరస్తా వరకు కోటి రెండు లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డు రెన్యూవల్ పనులకు, తిమ్మాపూర్ నుంచి కర్కపట్ల గ్రామ సమీపం వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణానికి, తిమ్మాపూర్ నుంచి బోటి మీది తండా మీదుగా లక్ష్మా పూర్ గ్రామం వరకు నిర్మిం చనున్న రోడ్డు పనులతో పాటు జలాల్‌పూర్‌లోని కురుమ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో వ్యవ సాయానికి 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ కుషంగల సత్య నారయణ, పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సిం హ్మా, నర్సింహ్మా రెడ్డి, ఎంపీటీసీలు కుర్మిండ్ల అనితా ఈశ్వర్ గౌడ్, శ్రీహరి, సర్పంచ్‌లు సంగిశెట్టి వెంకటే ష్, పల్లె ఇందిరా బాల్ నర్సయ్య గౌడ్,అరుణా శ్రీనివాస్,వడ్లకొండ ఆనంద్, కొండోజు అంజనే యులు,మన్నె శ్రీధర్, వెంకటేష్ గౌడ్,మేడబోయిన గణేష్,సర్పంచ్‌లు పూడూరి నవీన్ గౌడ్, బీరప్ప, భరత్, ఉపేందర్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో స్వల్ప ఉద్రిక్తత

తిమ్మాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అభి వృద్ధి పనులపై విప్ సునీతా మాట్లాడుతుండగా పలువురు కాంగ్రెస్ నాయకులు తిమ్మాపూర్‌ను దత్తత తీసుకొని గ్రామాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. గ్రామంలో చేపట్టిన వైకుం ఠ ధామం పనులు నిలిచిపోయాయని గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. దీం తో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డు కోవడం తప్పా కాంగ్రెస్ నాయకులకు మరో పని లేదని విమర్శించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో చేప్పాలనడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుం ది. ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు సర్ధిచెప్పడంతో గొడవ సర్ధుమనిగింది.

తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ


మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

భువనగిరి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల పోరాటంగా వక్రీక రించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం రాష్ట్ర క మిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని అనాజీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మతాలకు అతీతంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాంకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఐక్యంగా పోరాటాలు చేశారన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీకి చెందిన వారు ఎవరూ లేరన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నేటి తరం యువతకు తెలియజేసేం దుకు సెప్టెంబర్ 17న గ్రామగ్రామాన పోరాట వార్షికోత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాల న్నారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడుతూ ఈ నెల 13,14వ తేదీల్లో నిర్వహించనున్న మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశ్, గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేశం, బాలయ్య, జహంగీర్, కృష్ణ, పాండు, కిషన్ పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన


భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు, రైతులు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో మదర్ థెరిస్సా స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహకారంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించనున్న శ్రీ మత్స్య గిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం నూతన భవన నిర్మాణానికి సోమవారం సర్పంచ్ మరిపల్లి యాదయ్య, ఎంటీఆర్‌డీఎస్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ఫాదర్ జూలియస్ శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా స్వచ్ఛంద సంస్థ రైతు ఉత్పత్తిదారుల భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయ మన్నారు. గత ఆరు సంవత్సరాల క్రితం కొద్ది మంది రైతులతో ఏర్పాటు చేసుకున్న సంఘం నేడు 530 మంది రైతులతో నడుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా సంస్థ సభ్యులు జోసఫ్, రాజు, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, రైతు సంఘం అధ్యక్షులు వల్లపు సైదులు, మాజీ ఎంపీటీ సీ అంతటి నర్సయ్య, రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరయ్య, మత్స్య గిరి, భూపాల్, మాధవి, హనుమయ్య, ఉప్ప లయ్య, వీరయ్య, వెంకటయ్య, అంజయ్య, చం ద్రయ్య, సీతఓట నర్సింహ చారి పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత.. ఆచార్య వినోబాభావే


వినోబాభావే విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి: భూదానోద్యమానికి ఆద్యుడైన ఆచార్య వినోబాభావే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని భూదాన్‌పోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టి పోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో వినోబాభావే సేవా సమితి ఆధ్వ ర్యంలో ఆయన 128వ జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా టూరిజం పార్కు ఆవ రణలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే దేశవ్యాప్తంగా 84వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి 44 లక్షల ఎక రాలు భూమిని సేకరించి పేదలకు పంచిపెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆచార్య వినోబాభావే, భూదాత వెదిరె రాంచంద్రారెడ్డి ఆశ యాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. కార్యక్రమంలో వినోబాభావే సేవాసమితి అధ్యక్షుడు కొయ్యడ నర్సింహగౌడ్, ప్రధాన కార్యదర్శి వేశాల మురళి, భారత భాస్కర్, అయిటిపాముల మశ్చేందర్, పొట్టబత్తిని శేఖర్, ఏలె మాణిక్యం, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

గుండాల : మండలంలోని అంబాల గ్రామంలోని సర్వే నెం.230లోని 12 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్‌లో ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సీహెచ్.కుమార్, ఎ.యాదయ్య, చింత నర్సయ్య, రవి, గణేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామం లో పెద్ద చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ పలువురు రైతులు సోమవారం గ్రామా నికి వచ్చిన చిన్న నీటిపారుదల శాఖ ఏఈ చంద్రశే ఖర్‌కు వినతి పత్రం అందజేశారు. చెరువు అలుగు, తూములు, పంట కాల్వలు, కట్ట మరమ్మతులు చేయాలని వినతి పత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు ముక్కెర్ల మల్లయ్య, మోత్కూరు చిటుకలయ్య, కొంపెల్లి సోమయ్య, కొంపెల్లి రాజు పాల్గొన్నారు.

ఆలయానికి వీల్ చైర్లు బహూకరణ

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి మండలంలోని నరసాయగూడెం కు చెందిన మాజీ ఎంపీపీ దివంగత తుమ్మల నర్సయ్య జ్ఞాపకార్థం వారి మనవళ్లు వరుణ్ రాజ్, సచిన్ తరుణ్‌లు సోమ వారం ఆలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్య క్రమంలో తుమ్మల సంతోష్, అంజయ్య, మల్లేశం, పాండు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాల 2005 – 06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం షూ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలకుంట్ల శ్రీనివాస్, వరమ్మ, వెంకట నరసింహ రెడ్డి, మాధవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక ఐలమ్మ


చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మోత్కూరు : బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక చాకలి ఐయిలమ్మ అని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. సోమ వారం మండలంలోని పాలడుగు గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన నిప్పు కనిక ఐలమ్మ అన్నారు. తెలంగాణలోని రాచరికానికి వ్యతిరేకంగా తెగబడి, తిరగబడి చేసిన పోరాటమే సాయుధ రైతాంగ పోరాటమన్నారు. ఈ కార్యక్రమంలో దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమ రాజ్, వడ్డేపల్లి లక్ష్మణ్, సైదులు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి సన్మానం

ఆలేరు రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాప కుడు డాక్టర్ చిందం సత్యనారయణ కు వాణిజ్య శాస్త్రంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కార అవార్డు వచ్చిన సందర్భంగా సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయపాల్ రేవతి రాజు, వెంకటేశం,హరిత, నంద కుమార్, మల్లేశం, విద్యాసాగర్, మమత, బాల్ రాజ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


భూదాన్‌పోచంపల్లి : సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు


బొమ్మలరామారంలో..

యాదగిరిగుట్ట: అంగన్‌వాడీల సమస్యలు పరిష్క రించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లూరి ఆంజనేయులు, పుప్పాల గణేష్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమ లు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్షురాలు పెంట శోభ , జిల్లా కమిటీ సభ్యురాలు కుసుమ కళ్యాణి, నాయకు రాలు గుడ్ల సునీత, గడ్డం పాపమ్మ, రాంపల్లి వరల క్ష్మి, రమాదేవి, శోభారాణి, సరిత, విజయలక్ష్మి, సునీత, సువర్ణ, సత్యలక్ష్మి, శోభ, శోభ, మంగ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిం చాలని సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు బూర్గు స్వప్న అన్నారు. తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మె చేపట్టారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు అందజేయాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ కింద రూ. 10లక్షలు, ఆయాలకు రూ. 5లక్షలు అందజేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు రూ.26వేల వేతనం చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లా డారు. గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, పిల లకు పౌష్టికాహారం అందజేస్తూ, చిన్నారులకు విద్యాబోధన చేస్తూ విశేష సేవలందిస్తున్నార న్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సునంద, వసంత, జంగమ్మ, రుక్మిణి, పారిజాత, మంజుల, అన్నపూర్ణ, స్వప్న, కల్యాణి, హేమలత, పద్మ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

బొమ్మలరామారం: అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు కోరారు. తమకు కనీస వేతనాలు, పింఛన్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బొమ్మల రామారంలో సమ్మెను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడారు. వీరి సమ్మెకు సీపీ ఎం మండల కార్యదర్శి శ్రీశైలం సంఘీభావం తెలిపారు. సమ్మెలో కరుణ, తేజ, రమాదేవి, మం జుల, సుల్తానా, పద్మ, సక్కుబాయి పాల్గొన్నారు.

తుర్కపల్లి: అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోత రాజు జహంగీర్ అన్నారు. సోమవారం అంగన్ వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెను ఆయన ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మం డల కన్వీనర్ తూటి వెంకటేశం, మండల నాయకు లు గడ్డమిది నర్సింహ్మా, అంగన్వాడిలు సునిత, స్వరూప, ర జిని, సరిత, స్వప్న, లావణ్య, భాగ్య, జ్ఞానేశ్వరి, పరమేశ్వరి బాలమణి, రమ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో పీఏసీఎస్ భవనం నిర్మిస్తాం


భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: ఆధునిక హంగులతో యాదగిరిగుట్ట పీఏసీఎస్ భవనాన్ని నిర్మిస్తామని ఆ సంఘం చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి అన్నారు. సోమ వారం మండలంలోని సైదాపురం రెవెన్యూ పరిధిలో రూ.50లక్షలతో నిర్మిస్తున్న నూతన పీఏసీఎస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ చేసి మాట్లాడారు. యాదాద్రి రింగు రోడ్డు నిర్మాణంలో భాగంగా కోల్పోయిన పాత భవనానికి వైటీడీఏ నుంచి మంజూరైన నష్టపరిహారం నిధుల తో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామ న్నారు. కార్యక్ర మంలో ఎంపీపీ చీర శ్రీశైలం, పీఏసీఎస్ వైఎస్‌చై ర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్ సురేందర్, సర్పంచ్ లు బీర్ల శంకర్, పుల్లయ్య, శ్రీశైలం, పాల సంఘం చైర్మన్ వంటేరు ఇంద్రసేనారెడ్డి, దుంబాల వెంకట్ రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు కవిడె మహేంద ర్, పీఏసీఎస్ డైరెక్టర్లు లలిత, యేలందర్‌రెడ్డి, లిం గం గౌడ్, రమాదేవి, మల్లేశం, రామకృష్ణ, రమేష్, రాజు, సుశీల, కవిత, కిష్టయ్య, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి


అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యా లయంలో తెలంగాణ సాయుధ 75వ వార్షికోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట వీరులు ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి, జై నిమల్లయ్య గుప్తా చిత్రపటాలకు సోమవారం సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాము లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాశపాక దయాకర్, సిలివేరు దుర్గయ్య, సీపీఐ భువనగిరి పట్టణ కార్య దర్శి పుట్ట రమేష్, సార కృష్ణ, వెంకటేశం, వనం పూజిత, పద్మ పాల్గొన్నారు.

అమరుల ఆశయసాధనకు కృషిచేయాలి

రాజాపేట : అమరుల ఆశయసాధనకు కృషిచేయా లని సీపీఐ జిల్లా నాయకుడు కొల్లూరి రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. తెలం గాణ రైతాంగ సాయుధ పోరాటయోధుల వారోత్స వాల్లో భాగంగా సోమవారం మండలంలోని బొం దుగుల, బేగంపేట, రేణికుంట గ్రామాల్లో అమ రుల స్థూపం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంక టస్వామి, రామస్వామి, మూల హరినాథ్, రాము లు, బొద్దుల ఆదినారాయణ, బొద్దుల చక్రపాణి, రత్న, నర్సింహులు, పోచయ్య పాల్గొన్నారు.

ఉద్యమాల్లో గద్దర్ పాత్ర అద్వితీయం


రామన్నపేట : గద్దర్ సంస్మరణ సభలో మాట్లాడుతున్న స్కైలాబ్‌బాబు

రామన్నపేట : తెలంగాణ సాంస్కృతిక ఉద్యమాల్లో ప్రజా యుద్ధనౌక గద్దర్ పాత్ర అద్వితీయమని కేవీపీ ఎస్ రాష్ట్రకార్యదర్శి స్కైలాబ్‌బాబు అన్నారు. సోమ వారం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన గద్దర్ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను పాటగా మలచి పాలకుల వెన్నులో వణుకు పుట్టిం చిన ప్రజాగాయకుడు గద్దర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజా గాయకుడు నర్సిరెడ్డి పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్య క్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, గంటిపాక శివకు మార్, ఈర్లపల్లి ముత్యాలు, దేశపాక రవి, కందుల హన్మంత్, మద్దూరి ఐలయ్య, నకిరేకంటి సురేష్, గంటిపాక శ్రీకాంత్, పండుగ రాజమల్లు, మేకల జలేందర్, సంపత్, వలమల్ల నరేష్, మజ్జూరి సాయి, లింగస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చాడ భాస్కర్‌రెడ్డి

తుర్కపల్లి: కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసి డెంట్‌గా కోనాపూర్ గ్రామానికి చెందిన చాడ భాస్క ర్‌రెడ్డిని నియమిస్తూ సోమవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లడుతూ తన ఎన్నికకు సహకరిం చిన డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూ దన్‌రెడ్డి, శంకర్‌నాయక్, ఎంపీటీసీలు శ్రీని వాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

భువనగిరి : కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షు డిగా మండలంలోని వడపర్తి గ్రామానికి చెందిన సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి నియమితుల య్యారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీ కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజే శారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మండ లంలో పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తా మన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి


వినతిపత్రం ఇస్తున్న వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ నాయకులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో మాం సం దుకాణాలన్నీ అలాల్ మాంసాన్ని విక్రయిస్తు న్నాయని, దీని వల్ల హిందువులు ఇబ్బంది పడాల్సి వస్తుందని, జట్కా మాంసం (అలాల్ లేని మాసం) విక్రయ దుకాణానికి అనుమతి ఇవ్వాలని విశ్వ హిందు పరిషత్, భజరంగ్ దళ్ సభ్యులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మంలో వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ నాయకులు కర్రె ప్రవీణ్, రాఘవుల సాయికిరణ్, దూసరి ప్రవీణ్, ఆకుల అనిల్, సుక్కల శ్రీశైలం, బోదాసు నర్సిం హ, కొన్నె ప్రశాంత్, గడ్డమీది నవీన్, దారాల కిట్టు, అరిపిరాల ఉపేందర్ రెడ్డి, కర్రె శ్యామ్, సందె ప్రవీణ్, శివరాత్రి శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం, నిధానపల్లి గ్రామాల్లో సోమవారం కాటమయ్య బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్ల, శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి కంఠమహేశ్వ రస్వామి, సురమాంబదేవిలకు నైవేద్యంగా సమ ర్పించారు. నీర్నెములలో కట్టమైసమ్మకు బోనాలను సమర్పించారు. ఈ వేడుకల్లో నార్మాక్స్ డైరెక్టర్ మండడి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు గుత్తా నర్సిం హారెడ్డి, ముత్యాల సుజాత పలువుఉ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నిధానపల్లిలో బోనాల వేడుకల్లో పాల్గొన్న నాయకులు